
# నువ్వేకదా ఈ నవ్వుకు కారణం

సుగంధ శ్రీనివాస్

“పరిమళించు పున్నమిలో ...
ప్రణయ వీణ పలికింది....”

రేడియోలో వస్తున్న పాట చెవిన సోకగానే సవ్యసాచి మనసు తననొదిలి పోతున్నట్టనిపించింది.

ఆహా! ఈ టైంలో వాసంతి వుంటే ఎంత బావుండు...,



కళ్ళు మూసుకున్నాడు. మబ్బులు కమ్మిన ఆకాశం.. పూవుల మీదినుంచి వీస్తున్న అల్లరి చల్ల గాలి...

ఆనందాన్ని ప్రకృతితో పంచుకుందామని కిటికీ దగ్గరికెళ్ళాడు.

ఆరు నెలలవుతోంది ఈ ఊరికొచ్చి - పెళ్ళయి కూడా!

రావడంతోనే “ఒక కోరిక” అంది వాసంతి.

“మనకు టీ.వి. వద్దు... రేడియో.. ఓ టేప్ రికార్డర్, బీరువా నిండా పుస్తకాలూ, సైగల్.. ముఖేష్ పాటలు...” అంది గుండెల మీద వాలిపోతూ.

“ఇంకా...” అన్నాడు కొనసాగింపుగా.

ముక్కుతో ఆయన గొంతు కింది నుండి పొట్టవరకు నిలువునా గీతలు గీస్తున్నదల్లా ఆగింది.

ఈ కోరికలకు ముందు కూడా “ఒక కోరిక” అంది.

“నాకు పట్టణాలంటే ఇష్టముండదు. పుట్టి పెరిగింది అక్కడే కదా! తమరి పోస్టింగ్ ప్లేస్‌లోనే మన కాపురం...”

భావుకత్వం నిండా వున్న అమ్మాయి కావాలని కోరుకుని చేసుకున్నవాడే కదా! మరి ఇలాంటి కోరికలే వారికుండేది.

‘ఇంకా’ అని అడిగాడు కదా!

“నెలలో కనీసం రెండు రోజులైనా ఒకరికొకరు దూరంగా వుండాలి. దూరంగా అంటే కనబ

డకుండా వేరే ఊళ్ళల్లో అన్నట్టు...''

'దూరంగా వుండడమెందుకో' అదే అడిగాడు.

''... విరహం వల్ల ధ్యానం... ధ్యానం వల్ల ఇష్టం.. ఇష్టం వల్ల సంతుష్టం...'' అని చెబుతూ తన పెదాలను ఆయన పెదాల మీద అద్దింది. ఆ ప్రపోజల్ సవ్యసాచికి ఇష్టమనిపించకపోయినా ప్రస్తుత సన్నివేశం మౌనంగా వుండమంది.

ఇంటినుండి బయటికి వెళ్ళబుద్ధేయదు ఆమె ఇంట్లో వుంటే! ఏరికోరి వినే పాటలు... ఆ పాటలకి అపుడపుడు నడుమూపుతూ ఊపుతూ వచ్చి తాకి ఆయన గుండెను కూడా ఊపేది.

అది ఏ రాత్రయినా కానీ నెలవంక నుండి నిండు పున్నమి వరకు వీరి ఇంటిచుట్టే తిరుగుతూ వుంటాయి.

ఆ వయ్యారాలు.. సయ్యాటలు, సపర్యలు, సల్లాపాలు...

ఆగి ఆగి చూసే గాలి... పో పొమ్మని నవ్వే జాజి తీగ.

ఆ ఇల్లు ఒక ఆనందానంద సుందర బృందావనం.

తదేకంగా కిటికీలోంచి చూస్తున్న సవ్యసాచి ఒక్కసారిగా గుమ్మంవైపు చూశాడు. కళ్ళు అప్రయత్నంగా పెద్దవయాయి.

లంగా ఓణీతో పూబోణి లాంటి అమ్మాయి!

''అక్కయ్య ఇంట్లో లేదా బావా?'' శ్రావ్యమైన గొంతుకు ప్రతి పలుకూ సంగీతమే!

''లే... లేదు. ఊరెళ్ళింది'' తడబడకూడదనుకున్నా తప్పింది కాదు.

''అందుకేనా ఈ నిరీక్షణా వీక్షణ క్షణాలు..'' కిసుక్కున నవ్వింది.

ఆ నవ్వులో గుండెను కోసే మెత్తని పూలు రాల్తాయి. కుడి బుగ్గ మీద సొట్ట ఎవరి కళ్ళనైనా అతికించుకుంటుంది.

''నేను గంటక్రితమే వచ్చాను'' అడక్కున్నా చెబుతోందంటే అర్థం...? పరమార్థమే!

ఈయనగారు డబ్బుల కంటే మాటలనే ఎక్కువ పొదుపు చేసేలా వున్నాడనుకుందేమో... అంతవరకూ ఎడం భుజం మీదుగా ముందుకున్న జడను సుతారంగా వెనక్కి తోస్తూ వెనుదిరిగింది.

ఈ ఆడవాళ్ళు 'ఊచకోత' ఎక్కడ నేర్చుకుంటారోగానీ... ఇందాక వెనకుండాల్సిన జడను ముందుకు తీసుకొచ్చి చూపింది. ఇపుడు తను వెనక్కి తిరుగుతోందని మళ్ళీ వెనక్కి తోసుకోవడంలో అర్థం... అర్థం చేసుకుంటే అనర్థమే!



కానీ సవ్యసాచి అలాంటివాడు కాదు. ఏదో అలా నాలుగు పాఠాలు చెప్పుకునే బడిపంతులు. కాస్తోకూస్తో అందం. ఆ అందానికి మెరుగులు దిద్దినట్లుండే నిరంతర చైతన్య వాహినిలా చిరునవ్వు...

లేలేత చెక్కిళ్ళు... బలమైన ఛాతి.. పెదాల మీది నవ్వును చూపించే కళ్ళు. నుదురు మీద పరుచుకున్నట్టుండే జుత్తు... అంతా కలిపి ముద్దొచ్చే ముఖం.

* * *

ఆ ఇంటికొచ్చాక మొదటి ఆదివారం... ఇద్దరూ కల్సి పులిహోర చేసుకుతిని కాస్త కునుకుతీద్దామనుకున్న సమయమది.

భోజనాలయ్యాక మేగజైన్ ముందేసుకుని, బెడ్‌రూంలోకి ఇంకా రాని వాసంతిని వచ్చాక ఏం చేయాలా అని ఆలోచిస్తూ బోర్లా పడుకుని ఉన్నాడు.

మువ్వల చప్పుడు ... దగ్గరగా... గుమ్మానికి దగ్గరగా... ఇంకా దగ్గరగా... అంతే! సడెన్‌గా లేచి వాసంతిని పట్టుకోబోయాడు.

కెవ్వునరిచారు - ఇద్దరూ!

అరవాల్సింది ఒక్కరే కదా! అయోమయంగా వెనక్కి తిరిగాడు.

''ఛీ! సిగ్గులేదు...'' అంది వాసంతి మురిపెంగా.

''... చూశావ్‌గా! ఈయనే!'' ఓవైపు సిగ్గుపడుతూనే తేరుకుని పరిచయం చేసింది.

''నమస్తే!'' అంటూ చేతులు జోడించి ''..... నా పేరు రమ్య'' అంది.

''న... నమస్తే!'' అంటూ గుటకలు మింగాడు.

వచ్చినవాళ్ళు నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.

గాలి తీసిన బెలూన్‌లా మెత్తబడిపోయాడు. ఆ పిల్ల ఏమనుకుందో ఏమో! ఇలా పరువుపోతుందని తెలిస్తే అసలు మీదికి లాక్కోపోదును కదా! ఇంకా మంచిదైంది. లేకపోతే వాసంతికి బదులు ఆమెను... ఊహించలేకపోయాడు.

సాయంత్రమైంది. డాబా మీద చల్లగాలికి నిలుచునున్నాడు.


## తెరపై మరో ఇషా

కలల బేహారి సుభాష్ ఘై తీస్తున్న కొత్త సినిమా 'కిస్నా'లో నాయికగా పరిచయమవుతున్న ఈ అమ్మడి పేరు ఇషా శ్రావణి. వివేక్ ఒబెరాయ్ సరసన నాయికగా వేస్తున్నది. ప్రఖ్యాత డాన్సర్ దక్షా సేథ్ కూతురు. శ్రావణికి ఆమీర్ ఖాన్ అన్నా, సైఫ్ అలీ ఖాన్ అన్నా విపరీతమైన ఇష్టం. కిస్నా సినిమాలో ముద్దుల దృశ్యాలుకూడా వున్నాయట. ఇంకో నెల రోజుల్లోగా ఈ సినిమా విడుదలవుతుంది. సుభాష్ సినిమా దేశ్ పర్‌దేశ్ ఆరోజుల్లో మహిమా చౌదరికి మంచి పేరు తెచ్చిపెట్టింది. కథానాయికను అందంగా చూపించడంలో సుభాష్‌ది రాజ్‌కపూర్ స్కూలు. కానీ కథానాయికలతో తగాదాల్లోకూడా అతనిది ప్రత్యేక స్టైల్. మహిమతో సుభాష్ తగాదా అందరికీ తెలిసిందే.

## సిడి రాక్

క్రమపద్ధతి ప్రకారం పుస్తకాలను అమర్చుకునే బుక్‌షెల్ఫ్‌లు లేదా ర్యాక్‌లలాగే సి.డి ర్యాక్‌లు కూడా ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి రంగ ప్రవేశం చేస్తున్నాయి. మనం వెతుక్కోవలసిన శ్రమలేకుండా ఒక మీట నొక్కితే చాలు చక్కగా వరుసక్రమంలో పేర్చి వున్న సి.డీలు కిందనుంచి పైకి మన కంటిముందు కదలాడతాయి. మనకు అవసరమైన సి.డి వద్ద వేలుపెట్టగానే కదలడం ఆగిపోతుంది. ఒకవేళ మనకు కావలసిన సి.డి వెంటనే కనబడలేదనుకోండి, ఈసారి టైటిల్స్‌వారీగా పైనుంచి కిందకు చకచకా చూపించేస్తుంది. బ్యాటరీలతో పనిచేసే ఈ స్టోరేజ్ ర్యాక్‌లో కనీసం 75 సి.డిలు వరకు దాచుకోవచ్చు. ఇందులో వుంచిన సి.డిలు దుమ్ము, ధూళి తగలకుండా సురక్షితంగా కూడా వుంటాయి.

పూర్తి వివరాలు కావాలనుకుంటే *www.gadgets.co.uk* సైట్ చూడవచ్చు.



''ఏం చూస్తున్నారు?''

'ఎవరు!' అనుకుని వెనక్కి తిరిగాడు.

'రమ్య!!' తనకు తెలియకుండానే నోరు తెరిచాడు.

'''మాటలు రావా మీకు...?'' సూటిగా చూస్తూ అడిగింది.

ఠక్కున నోరు మూసి మౌనంగా వుండిపోయాడు.

''ఇది మా పిన్ని వాళ్ళిల్లు. అపుడపుడు ఇక్కడికి వస్తుంటాను. ప్రస్తుతం బి.యస్సీ ఫైనల్..'' మీరడగని అడగలేని ప్రశ్నలన్నిటికీ ఇదిగో ఇవే సమాధానాలు అన్నట్లు చకచకా చెప్పేసింది.

అయినా ఏ రెస్పాన్సు ఇవ్వలేదు సవ్యసాచి.

''..... అపుడేమో చాలా 'ఫాస్టు'గా వున్నారు. ఇక్కడ మాత్రం మౌనవ్రతం చేస్తున్నారు. మీ సంగతి ఇలాకాదు. ఈరోజు ఫాస్టింగుంచితే సరి!'' గునుగుతున్నట్టు అని చిలిపిగా నవ్వుతూ వెళ్ళిపోయింది.

విస్తుపోయాడు. 'ఇదేంటిరా బాబూ.. ఈ పిల్ల ఫాస్టింగంటుందేంట'ని అడ్వాన్స్‌గా వుండడంకోసం కిందికి వచ్చేశాడు.

సరిగ్గా తొమ్మిది గంటలకు వచ్చింది. వస్తూనే ''.... అక్కా! ఇంట్లో అన్నీ దోమలు... నేను నీతో పడుకోనా...'' ఐస్ చేసింది.

గుండె జర్రున జారింది. అంతక్రితం నాలుగైదు రోజులు'అధికారికం'గానే ఆర్డర్ వచ్చింది – ప్రకృతి ధర్మంగా!

మళ్ళీపుడు మరోరోజు. దీనంగా వాసంతిని చూశాడు.

అయినా ఆడదాని చూపుకు మగవాడు కరగడమో, మాడడమో జరుగుతుంది. ఆ వరం మగవాళ్ళకు ఇవ్వలేదుగా దేవుడు.

ఆడవాళ్ళు అందరూ ఒక్కతీరే సుమా!

'ఈ రాత్రికి ఇంతే'నన్నట్లు ఒక చిన్న నవ్వు పెదాల మీద రాసుకుంది. నిద్ర మధ్యలో ఓదార్చడానికొస్తుందన్న ఆశ కూడా లేదు.

నిరాశ, నిస్సత్తువ, నిర్లిప్తత.... పాపం! వెళుతున్నవాడల్లా రమ్యవైపు ఓసారి చూశాడు. కన్నుగీటింది అల్లరిగా!

ఇంకా అక్కడుంటే ఉడికిస్తూ ఊరిస్తారని లోనికెళ్ళి దుప్పటి కప్పేసుకున్నాడు.

* * *

అలాంటి అల్లరి రమ్య మళ్ళీ ఈరోజు వచ్చింది.

వచ్చీరావడంతోనే చూపులతో కొరుక్కుతిన్నంత పని చేసింది.

ఆదివారమని బజారుకెళ్లొచ్చాడు. కొన్ని సామానులు, మరికొన్ని సరుకులు తెచ్చాడు. వాసంతి వెళ్ళి రెండు రోజులవుతోంది. ఇక వస్తే రేపు రావచ్చు.

తన కండిషన్ ఒప్పుకునేవరకూ ఒదిలిపెట్టలేదు. ఇలా నెలకు రెండు రోజులు నాకు దూరంగా వుండాలని వెళుతోంది.

ఓ పుస్తకం ముందేసుకోనున్న సవ్యసాచి ఎదుట రమ్య... గతుక్కుమన్నాడు.

''మునక్కాడ చారు... పిన్ని పంపించింది'' కళ్ళలోకి సూటిగా చూస్తూ నిలబడింది. ఎక్కువసేపు ఆమెను నిలబెడితే తట్టుకోవడం కష్టమని పించేలా ఆ శరీరాన్ని కైపుగా వ గ్రా . . . షు . . . తో...ది.

తీసుకోబోతుండగా 'రాత్రికి కంపెనీకి రానా... ఇంట్లో దోమలు...'' అంది నర్మగర్భంగా.

'ఆడపిల్లేనా అసలు కొంపలు కొల్లగొట్టేలా వుందే!' విననట్టే ఊరుకున్నాడు.

సరిగ్గా రాత్రి పదవుతుండగా తలుపు చప్పుడైంది.

వెళ్ళి తీస్తే.. నీలం రంగు నైటీలో దిండును గుండెలకాన్చుకుని మత్తుగా చూస్తూ... ఆవులిస్తూ...

చెమటలు పుట్టాయ్ సవ్యసాచికి.

వయ్యారంగా నడుస్తూ తోసుకుని వస్తున్నట్లు రాసుకుంటూ లోనికెళ్ళింది. గుండె మళ్ళీ జారిపోయింది.

అతనెదురుగా కుర్చీ వేసుకుని ఆ దిండునలాగే పట్టుకుని అదే చూపు... అంతే మత్తు.

చిత్తైపోతున్నాడు కొత్తగా గాభరాపడుతున్నాడు.

''బావా... నీ హాండ్‌సమ్‌నెస్ నచ్చింది. నీ అమాయకత్వంలో దాగున్న అల్లరితనం ఇంకా నచ్చింది'' ముద్దుముద్దుగా మాటలు.



## వీళ్లు బాగుపడరు

జిస్మ్ సినిమా వచ్చినపుడు బిపాషాను సెక్స్ గాడెస్ కింద జనం తీర్మానించారు. ఇక ఈ దెబ్బతో ఫ్లాప్‌ల దరిద్రం వదిలినట్టేనని తనూ ఆనందించింది. కానీ బిపాషాకు ఆ తరువాతే అసలు కష్టాలు మొదలయినాయి. మల్లికా షెరావత్‌లు, మేఘనానాయుడులు, రాఖీ సావంత్‌లు అసంఖ్యాకంగా పుట్టుకువచ్చి ఆమెను ఆశించిన మేర వెలగకుండా ఆర్పేశారు. మరోవైపు పెద్ద హీరోయిన్‌లంతా సినిమాల్లో ఈ దిగజారుడు సంస్కృతికి బిపాషానే కారణమంటూ ఆడిపోసుకోవడం ఆరంభించారు. దానితో బిపాషాకు ఇప్పుడు మనుషుల మీద బాగా అసహ్యం పుట్టుకువచ్చేసింది. కారాలూ మిరియాలూ నూరుతోంది. ''షరోన్ స్టోన్ కాళ్లు ముడుచుకు కూచుంటే అదిరిందంటారు. అదే నేను చేస్తే చాలా హీనమైన మాటలతో తూట్లు పొడుస్తారు. ఈ దేశంలో చెట్లు చుట్టూ తిరిగే హీరోయిన్‌లు వున్నంతకాలం మన సినిమాలు బాగుపడవు''అంటూ ఆశీర్వదిస్తోంది.



''నేను అల్లరోడినా..'' నమ్మలేనట్లు చూశాడు.

ఒక్కో అడుగు దగ్గరిగేస్తూ ఒళ్ళు విరుస్తూ, ఊపిరాపి చూస్తున్న సవ్యసాచికి అభిముఖంగా వచ్చి నిలబడింది చేతులు సాచి.

***

''నే చెప్పా కదే!'' గర్వంగా అంటోంది వాసంతి.

''ఏమో అక్కా...! ఈకాలంలో ఇలాంటి మగాడుండడం... చాలా గ్రేట్. అదే వేరేవాడైతేనా నేను చేసిన పనులకు పిప్పరమెంటులా చప్పరించి మింగేవాడు'' చేతులూపుతూ కళ్ళింత చేసి చెబుతోంది రమ్య.

''ఇంకేమన్నాడే...!'' ఆసక్తిగా అడిగింది.

''అనడమా పాడా... దూరంగా నెట్టేసరికి వెళ్ళి గోడకి తాకింది నా తల. దిమ్మతిరిగిపోయింది అంతే! పొద్దున మేల్కొనేసరికి ఇదిగో ఈ ఉత్తరముంది ప్రక్కనే!'' అంటూ ఓ కాగితాన్ని వాసంతి చేతిలో పెట్టింది.

''డియర్ రమ్యా!

నువ్వు చదువుకున్న ఆధునిక తరానికి చెందిన దానవు. 'వర్జినిటి' గురించి నీ దగ్గర చెప్పడం చిన్నపిల్లకి చాక్లెట్ తినొద్దని చెప్పడం లాంటిది.

పెళ్ళి కావాల్సిన నీవంటి అమ్మాయి కావాలని నా ఒళ్ళోకి వస్తే... తిరస్కరించేంత నిగ్రహం నాకుంది. వయసు వేడిలో తెలిసీ తెలియని జడిలో కొట్టుకుపోతున్నదానిలా వున్నావ్! ఆ ఐదు నిమిషాలు గడిచాకగానీ తెలీదు నువ్వేం కోల్పోయావో – బయట నీకిది అలవాటైనా నాక్కాదు. నేనంటే సగం వాసంతిని. తనకు ద్రోహం చేయలేను.

జీవితంలో ఒక దశకు చేరుకున్నాక, స్థిరపడ్డాక శృంగార జీవితం నిజమైన తృప్తినిస్తుంది. నీలాంటి దానికి తృప్తి కాదుకదా – అపరాధభావాన్ని కల్గిస్తుంది. మనస్సాక్షి ఒకటుంది. అది మనం చేసే పనులను గమనిస్తూ వుంటుంది. మనకో సాంప్రదాయముంది. ఆ సాంప్రదాయాన్ని కొల్లగొట్టి మనమూ పశువుల జాబితాలోకి చేరడం తగదు. ఇదేదో పిరికితనంతో చెబుతున్న మాటలు కావు. చేతకాక వేదాలు వల్లించడమూ కాదు. ధైర్యముందని నిరూపించుకోవడానికి తప్పే చేయనవసరం లేదు.

ఒళ్ళు దగ్గరుంచుకుని ప్రవర్తించు ఇకముందు.

– సవ్యసాచి

ఒక్కటే నవ్వులు... వాసంతి విరగబడి నవ్వుతోంది.

''పాపం! ఎంతగా భంగపడ్డావే!'' దీనంగా ముఖం పెట్టిన రమ్యవైపు చూస్తూ అంది.

''మరీ ఇంత మంచి మగాడనుకోలేదు. భార్య ప్రక్కన లేకపోతే లెక్కలేనన్ని చిల్లరేషాలేస్తారే మగవాళ్ళు. కానీ బావ అలాంటివాడు కాదని తెలిసిపోయింది. నా కళ్ళు కూడా తెరుచుకున్నాయ్. అందరు మగవాళ్ళూ ఒకేలా వుండరు. పురుషులందు గొప్ప పురుషులు వేరయా అని. సరే! నువ్వు నాకు ఇంతక్రితమే తెలుసునని ఇదంతా మనిద్దరం ఆడిన నాటకమని చెప్పు. లేకపోతే మరోసారి వచ్చినప్పుడు పరువు తీస్తాడు. మొత్తానికి మీ ఆయన బంగారమే అక్కా!'' అంటూ వెళ్ళిపోయింది.

వాసంతి పెదాలపై నవ్వు మొగ్గలు విచ్చుకున్నాయి. 'వచ్చాక వచ్చి నన్ను చూశాక ఏం చెబుతాడ'ని ఎదురుచూస్తోంది. అపుడు ఎలా నవ్వాలా అని ఉవ్విళ్ళూరుతోంది.

★